
# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


మంగళవారం 25 మార్చి 2025


# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు




సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు జరగుతున్నా, "మాకు తెలియదు" అంటూ గ్రామపంచాయతీ అధికారులు చేతులెత్తేశారు. సంగారెడ్డి పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న కులబ్ గూరు గ్రామపంచాయతీ పరిధిలోని 216 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

**స్పెషల్ ఆఫీసర్ ఎక్కడ?**

అక్రమ నిర్మాణాలపై గ్రామస్థులు స్పందిస్తూ – "గ్రామంలో ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నా, పంచాయతీ అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. స్పెషల్ ఆఫీసర్ ఉన్నారా? లేరా?" అంటూ ఘాటుగా ప్రశ్నిస్తున్నారు.

ఎంపీఓ, పంచాయతీ సెక్రెటరీ ఈ విషయంపై అనవసరమైన నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "అధికారులందరూ తెలియదంటూ చేతులు దులుపుకుంటే, ఈ అక్రమ కట్టడాలు ఎవరి మద్దతుతో సాగుతున్నాయి?" అని గ్రామస్థులు మండిపడుతున్నారు.

**ప్రభుత్వ భూమిని చదును చేసుకుంటే... చర్యలు ఎక్కడ?**

స్థానికంగా అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణగా ఈ ఘటన మారిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న అధికార యంత్రాంగం మౌనం వీడకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

**అధికారుల మౌనం వెనుక రహస్యమేంటి?**

"ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు ఎక్కడ జరుగుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవాలి. కానీ, ఇక్కడ అంతా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇది అధికారుల ప్రమేయం లేకపోతే ఎలా సాధ్యం?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**చర్యలు తీసుకుంటారా లేదా?** కులబ్ గురు గ్రామంలో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ఇలా అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భూములు కొందరి చేతుల్లోకి వెళ్లిపోతే, నేరుగా పాలకులే బాధ్యత వహించాలి" అంటూ గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా పైన ఉన్న అధికారులు స్పందించి, అక్రమ కట్టడాలపై తక్షణమే విచారణ జరిపి, సంబంధితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే అని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు. "లేనిపక్షంలో దీన్ని నిరసన ఉద్యమంగా మార్చేందుకు వెనుకాడం" అని హెచ్చరిస్తున్నారు.

# చెట్లను నరికి వేటపై స్థానికుల ఆగ్రహం దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్




మిగతా 5లో


# ఎస్టీ గురుకుల పాఠశాలలో నూతన పురిఫైర్ వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే




మిగతా 5లో


# ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే 'ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము' రెండవ దశ ప్రారంభమైందని మెదక్ జిల్లా జనరల్ మేనేజర్ పరిశ్రమల శాఖ ఆర్ ప్రకాష్ రావు సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ రెండవ దశ దరఖాస్తు ప్రక్రియ తేదీ 31. 03. 2025 వరకు కొనసాగుతుంది. ఇదేళ్లలో టాప్ 500 కంపెనీల్లో కోటి మంది యువతకు ఇంటర్న్ షిప్ అవకాశాలను అందించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ పథకం ద్వారా యువత (12) నెలల పాటు నిజ జీవిత వ్యాపార వాతావరణం, వైవిధ్యమైన వృత్తులు మరియు ఉపాధి అవకాశాలను పొందగలుగుతారు. పథకంలోని ముఖ్యాంశాలు: 1. నెలవారీ భత్యం రూ. 5,000 మరియు వన్-టైమ్ గ్రాంట్ రూ. 6,000. 2. కనీసం 6 నెలల ఉద్యోగ శిక్షణతో 12 నెలల ఇంటర్న్ షిప్ వ్యవధి. 3. వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందడం, ప్రొఫిషనల్ నెట్వర్క్లను రూపొందించడం మరియు ఉపాధిని మెరుగుపరచడం. 4. ఇన్సూరెన్స్ కవరేజ్ కలదు. అర్హత ప్రమాణాలు: 1. 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు. 2. కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగులు ఉండరాదు. 3. విద్యార్హతలు: 10వ, 12వ, ఐటిఐ , పాలిటెక్నిక్, డిప్లొమా, లేదా గ్రాడ్యుయేషన్. 4. గత సంవత్సరం కుటుంబ ఆదాయం రూ. 8 లక్షల లోపు కలిగి ఉండాలి. సహాయం కోసం 1800116090 (టోల్ ఫ్రీ) లేదా pminternship.mca.gov.in సందర్శించండి. ఈ క్రింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తు ప్రక్రియను చాలా వివరంగా పొందవచ్చు: కావున ఆసక్తిగల / అర్హతగల అభ్యర్థులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు. జనరల్ మేనేజర్ జిల్లా పరిశ్రమల కేంద్రం మెదక్ జిల్లా

# జిల్లాలో వరి పంటకు సాగునీరు సమృద్ధిగా అందుతుంది

## జిల్లాలో రెండు లక్షల ఎకరాలు వరి సాగు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






మిగతా 4లో

## పేట పంచాయితీకి థై బజార్ వేలం ద్వారా తొమ్మిది లక్షల ఇరవై వేలు ఆదాయం : డి ఎల్ పి ఓ సురేష్ బాబు



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ అభివృద్ధికి థై బజార్ వేలం ద్వారా 9 లక్షల 20 వేల ఆదాయం సమకూరినట్లు మెదక్ డి ఎల్ పి ఓ సురేష్ బాబు తెలిపారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పై బజార్ వేలంపాట వేశారు.. పెద్ద శంకరంపేట కు చెందిన పోచయ్య తొమ్మిది లక్షల 20వేల రూపాయలకు వేలం పాట పాడి థై బజార్ దక్కించుకున్నారు.. పెద్ద శంకరంపేట గ్రామపంచాయతీ అభివృద్ధికి ఈ డబ్బులను వినియోగించినట్లు డి ఎల్ పి ఓ వివరించారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎంపీ ఓ విఠల్ రెడ్డి.. పంచాయతీ కార్యదర్శి వెంకటరాములు. తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలి



గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ ను వెంటనే తొలగించాలి అంటూ

మండల పరిధిలోని గ్రామాల ప్రజలు నిరసన దీక్షలు చేస్తూనే ఉన్నారు, సోమవారానికి 48 రోజులు పూర్తి కావస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు అంటూ మహిళలు గ్రామాల ప్రజలు యువత వివిధ యువజన సంఘాల సభ్యులు ఇతర పార్టీల నాయకులు గ్రామల ప్రజలకు మద్దతు తెలుపుతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి డంపింగ్ యార్డ్ జీవోను రద్దుచేసి మా గ్రామాలను కాపాడాలని వారు వేడుకుంటున్నారు. సోమవారం నాడు గుమ్మడిదల మండల పరిధిలోనీ జెఎసి నాయకులు యువజన సంఘాల సభ్యులు మహిళలు అంతా కలిసి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు.దఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల ఏర్పాటుతో మహిళలకు స్వయం ఉపాధి
### : దుబ్బాక పురపాలక కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : దుబ్బాక పురపాలికలో స్వయం సహాయక మహిళ సంఘాల బలోపేతమే లక్ష్యంగా ఐదు వార్డుల్లో మహిళా సంఘాల చేత నర్సరీల నిర్వహణను చేపట్టడం జరిగిందని దుబ్బాక పుర కమిషనర్

మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం పురపాలికలోని చెల్లాపూర్ 2, 3 వార్డుల్లో మహిళా సంఘాల చేత ఏర్పాటు చేసిన నర్సరీలను వాటిలోని మొక్కల పెంపకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికలోని చెల్లాపూర్ మల్లయ్యపల్లి ధర్మాజీపేట వార్డుల్లో ప్రతి వార్డుకు 5 వేల చొప్పున 25 వేల మొక్కలను పెంచేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలతో నర్సరీలను ఏర్పాటు చేశామన్నారు. నర్సరీ ద్వారా పెంచే మొక్కలను పది రూపాయలకు ఒకటి చొప్పున తామే కొనుగోలు చేసి రానున్న వర్షాకాలంలో పురపాలికలోని పలు వార్డుల్లో నాటేందుకు ప్రజలకు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అనంతరం రెండో వార్డులో ప్రజలకు ప్రతిరోజు వస్తున్న మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఆరా తీశారు. ఆయన వెంట వర్క్ ఇన్స్పెక్టర్ బుస్స ప్రవీణ్ మెప్మా సి ఓ రేణుక మెప్మా ఆర్పీలు తదితరులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




మునిపల్లి మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ సాదురాం కంటి ఆసుపత్రి సహకారంతో మండల పరిధిలోని తాటిపల్లి గ్రామ శివారులో గల యూనైటెడ్

స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ శిబిరానికి వృద్దులు పెద్ద ఎత్తున వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్యులు కంటి పరీక్షలు చేసి అద్దాలను అందజేశారు. ఇందులో భాగంగానే 25మంది కంటి సమస్యతో బాదపడుతున్నందున కంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్ లోని సాధారం కంటి ఆసుపత్రికి తీసుకెళ్తున్నట్లు వైద్యులు తెలిపారు. అలాగే రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి సహకారంతో కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనైటెడ్ స్కూల్ కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం, డైరెక్టర్ అరుంధతి, వేస్టేజ్ విన్నింగ్ టీం ప్రతినిదులు పెంటారెడ్డి, రాజేంద్రప్రసాద్, యాదగిరి, వైద్యులు భగవత్, శ్వేత, తాహెజలాల్, స్కూల్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ షౌకత్ అలీ, సిబ్బంది పెద్దలోడి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోరుతూ వినతి పత్రం

సిద్దిపేట:మేజర్ న్యూస్: తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ను,సంభందిత దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమాధికారి లక్ష్మీకాంతరెడ్డిలను కలిసి దివ్యాంగులకు 2016 చట్టం ప్రకారం అన్ని సంక్షేమ పథకాలలో 5% రిజర్వేషన్లు తప్పకుండా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 6016 రూపాయలు పెన్షన్ రావడానికి కృషి చేసి ప్రతి నెల పెన్షన్ సకాలంలో వచ్చేలా చూడాలని కోరారు.అలాగే బ్యాక్ లాగ్ ఉద్యోగాలు మంజూరు చేయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.అనంతరం పోలీస్ కమీషనరేట్ లో పోలీస్ కమిషనర్ అనురాధని మర్యాద పూర్వకంగా కలిసి తమకు జిల్లాలో సంపూర్ణ రక్షణ కల్పించాలని కోరుతూ దివ్యాంగులపై జరుగుతున్న హత్యలు,అత్యాచారాలు దాడులు,దౌర్జన్యాలను అరికట్టాలని,దివ్యాంగులకు నేటికి అవమానాలు,అవహేళనలు తప్పడం లేదని సమాజంలో చిన్న చూపుకి గురి కావాల్సి వస్తుందని కావున దివ్యాంగుల సమస్యలపై పోలీస్ స్టేషన్ కు వస్తే తక్షణమే పరిష్కారం చూపించి న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని





వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ అధ్యక్షులు దండు శంకర్,అధ్యక్షులు చిట్టెల సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ గూడూరి దుర్గయ్య,ఉపాధ్యక్షులు కెమ్మసారం అశోక్,అరికెల సత్తయ్య,ప్రధాన కార్యదర్శి పిల్లి అంజయ్య,కోశాధికారి గూడూరి బాబు,మహిళా విభాగం అధ్యక్ష- కార్యదర్శులు సరిత, బాలమణి,పిడిశెట్టి నారాయణ,ఆరగొండ మల్లేశం,ముక్కపల్లి కనకరాజు,తుమ్మనపల్లి అనిల్, గంటల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఒక చారిత్రాత్మకం
### : మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం ఒక చరిత్మాత్మకం అని మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్ తెలిపారు కొన్ని సంవత్సరాలుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేరేలా బిల్లును ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రాత్మకమని వట్టిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు రవీందర్ కళ్యాణ్ తెలిపారు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## తూప్రాన్ లో ముందస్తుగా సుమారు 40 మంది ఆశా వర్కర్లు అరెస్ట్
### - చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న మహిళలను ముందస్తుగా అరెస్టులు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పోలీస్ స్టేషన్ ఈ వివిధ జిల్లాల నుంచి చెందిన 40 ముందస్తు అరెస్టు చేశారు చలో హైదరాబాద్ పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదుకు తరలి వెళ్తున్నారు తూప్రాన్ పోలీసులు తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద మరియు ఇతర ప్రాంతాల నుండి నిజామాబాద్, కామారెడ్డి రామన్ పేట్ జిల్లాల నుండి చెందిన 40 మంది ఆశ వర్గాలను ముందు ఫారెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు, సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్ లో ఉంచి సాయంత్రం విడుదల చేశారు.

## నూతన వస్త్రాదరణ కార్యక్రమంలో
### : పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల కేంద్రానికి చెందిన ఉమాకాంత్ కుమారుని నూతన వస్త్రధారణ కార్యక్రమానికి సోమవారం హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతు-రు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణా ముదిరాజ్ బంధుమిత్రుడు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

## ఆత్మహత్య కాదు.. హత్యనే..?

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన దుబ్బాక పట్టణ శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై వద్ల గంగరాజు తెలిపిన వివరాల ప్రకారము మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన మంచే నర్సింలు గ్రామంలో కూలి పని చేస్తూ భార్య జమున కుమారుడైన మంచె అఖిల్ (27)తో కలిసి దుబ్బాకలో నివాసం ఉంటున్నాడు. అఖిల్ దుబ్బాక పట్టణంలో ద్విచక్ర వాహన మెకానిక్గా పనిచేస్తుండేవాడు. ఆదివారం రోజున వీరంతా పెద్ద గుండవెల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగిన బంధువుల విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు అఖిల్ తన మిత్రుడు అక్బర్ పేట భూంపల్లి మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన వల్లెపు సంతోష్ తో కలిసి దుబ్బాక పట్టణ శివారులోని ఎల్లమ్మ గుడి వద్ద రాత్రి వరకు విపరీతంగా మద్యం తాగారు. అనంతరం అఖిల్ యొక్క ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ తీసుకొని సంతోష్ వారి ఇంటికి వెళ్లిపోయాడు. తెల్లవారేసరికి అక్కడే అఖిల్ శవమై తేలాడు. దీంతో జరిగిన ఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని చూడగా అఖిల్ చనిపోయి ఉన్నాడు. అనంతరం





ఫైల్ ఫోటో

మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం దుబ్బాక 100 పడకల ఆసుపత్రికి తరలించారు. తమ కుమారుని మృతి పట్ల ద్విచక్ర వాహనము సెల్ ఫోను తీసుకెళ్లిన స్నేహితుడు సంతోష్ పైనే తమకు అనుమానం ఉందని మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై గంగరాజు తెలిపారు.

# నేడు ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం




రామాయంపేట మేజర్ న్యూస్ : రెడ్ క్రాస్ సొసైటీ, రాష్ట్ర కార్యదర్శి, సీఈఓ గారైన ప్రొఫెసర్ ఏ. శ్రీరాములు ఆదేశాను సారం తూప్రాన్ లోని వి. ఎస్. టి.ఇండస్ట్రీస్ సహాయ సహకారంతో ఈనెల 25.03.2025 న మంగళవారం నాడు ముప్పిరెడ్డిపల్లి విలేజ్ లో ని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి. జి. శ్రీనివాస శర్మ తెలిపారు. ఉదయం 9 గంటల నుండీ మధ్యాహ్నం 2గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ఉచితం గా మెడిసిన్స్ కూడ ఇవ్వడం జరుగుతుందనీ, పేషెంట్ లకు తోచిన విధముగా తమ సంస్థ సభ్యులు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో జరిగే ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో అవసరం ఉన్న వ్యక్తులు పాల్గొని, డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకొని, ఉచితంగా ఇచ్చే మందులను తీసుకెళ్లాలని వారు కోరారు. అవసరం ఉన్న వారికి ఆపరేషన్లు కూడా ఉచితంగానే చేయబడుతుందని తెలిపారు. వైద్య శిబిరం సందర్భంగా సోమ వారం నాడు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు ముప్పిరెడ్డిపల్లే కు చేరుకొని గ్రామపంచాయతీ ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు. గ్రామంలో ఉన్న వివిధ పార్టీల నాయకులతో చర్చించారు. వైద్య శిబిరం విజయవంతం కావడానికి కృషి చేయాలని కోరారు. వైద్య శిబిరంలో పాల్గొనాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు పి . లక్ష్మణ్ యాదవ్, దామోదర్ రావు, సతీష్ తో పాటు ఆశా వర్కర్ లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సాగు నీరు కోసం ప్రజావాణిలో గోడు వెళ్లబోసుకున్న రైతులు

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల సాగు నీరు అందకపోవడంతో ఎండిన పంటలను చూసి గుండె తలుక్కు పోవడం వల్ల జిల్లా పరిధిలోని మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన రైతులతో పాటు పరిసర గ్రామాల రైతులు సోమవారం రోజున కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో పంటల సాగు నీటి కోసం గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న సాగర్ జలాశయం తాలాపుకే ఉన్న పంటలకు సాగు నీరు లేక పంటలుఎండిపోతున్నాయంటూ అవేదన వ్యక్తం చేశారు. కూడవెల్లి వాగు నుండి మల్లన్న సాగర్ జలాలు సిరిసిల్ల వరకు వెళ్తున్నప్పటికి పాలకుల వివక్ష దోరణి వల్ల మిరుదొడ్డి మండల కేంద్రముతో పాటు పరిసరగ్రామాల రైతులకు అన్యాయం జరుగుతుందంటూ మండి పడ్డారు. కాలవల తవ్వకాలను పూర్తి చేసి చెరువులను నీటి తో నింపితే భూగర్భ జలాలు పెరుగుతాయని దీనితో సాగు నీరుకు ఇబ్బందులు ఏర్పడవని అన్నారు. ఇప్పటి కైనా అదికారులు



స్పందించి సాగునీరు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు.

# ఆషా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండించాలి

## సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి.భాస్కర్

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సి ఐ టి యు ఆధ్వర్యంలో ఆషా వర్కర్లు తమ హక్కుల కొరకు శాంతియుతంగా చలో హైదారాబాద్ కమిషనరెట్ ధర్నాకు వెళ్తున్న ఆషా వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడాన్ని సి ఐ టి యు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ ఖండించారు. అనంతరం జి.భాస్కర్ మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశాలకు ఫిక్స్ డ్ వెతనం 18,000/- రూపాయలు అమలు చేస్తామని హామీనిచ్చి అమలు చేయడం లేదని విమర్శించారు. ఆశాలకు ప్రమోషన్ పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కారం చేయకుండా జిల్లా వ్యాప్తంగా ఆశా వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గం అన్నారు. రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని మరణిస్తే మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సెలవులు ఇస్తామని టార్గెట్స్ రద్దు చేస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ఫిక్స్ ధ్ వేతనం 18 వేల రూపాయలను వెంటనే అమలు చేసి ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ పోరాటాలు మరింత



ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్లు దేవలక్ష్మి వసుంధర బాబాయి లత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను

# పరిశీలించిన ఎంపీడీవో



కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ పనులను సోమవారం నాడు ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు మౌలిక సదుపాయాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్త వహించాలని, కూలీలకు సకాలంలో కూలి డబ్బులు అందేలా చూడాలని సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రతీ కూలికి 100 రోజుల పని కల్పించడమే ఈ ఉపాధి హామీ పథకం చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు కౌడిపల్లి గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేశం , కారోబార్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిపో మేనేజర్ గా రఘు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఆర్టీసీ సిద్దిపేట నూతన డిపో మేనేజర్ గా రఘు సోమవారం రోజున బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు పని చేసిన సుఖేందర్ రెడ్డి బదిలీపై పరిగి డిపోకు వెళ్లగా, ఆయన స్థానంలో హైదరాబాద్ నుండి బదిలీపై సిద్దిపేట డిపోకు రఘు వచ్చారు. ఈ సందర్భంగా నూతన డిపో మేనేజర్ మాట్లాడుతూ డిపోను లాభాల బాటలో తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు తో పాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు సమిష్టిగా విధులు నిర్వహించాలని అన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలో- గత వారంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ముగ్గురు మందు బాబులు పట్టు పడ్డారు, సోమవారం నాడు ముగ్గురు వ్యక్తులను సంగారెడ్డి కోర్టు లో హాజరపరచగా న్యాయమూర్తి ఒక్కరికి రెండు రోజుల జైలు శిక్ష, మరొకరికి ఒక్కరోజు జైలు శిక్ష ,మరొకరికి 2000 రూపాయల జరిమానా విధించారు అని గుమ్మడిదల ఎస్సై మహేశ్వర్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు.

# అఖండ హరినామ సప్తవాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మండల్ చాప్త.కె గ్రామంలో నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తహ కార్యక్రమంలో సోమవారం పాల్గొని ఆశీర్వాదం తీసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగప్ప, నాయకులు అనంత్ రెడ్డి, సిద్ధన్న, పిరన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావు సహకారంతో ఏడు అంబులెన్సులు

## : రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా ఏడు అంబులెన్సులు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు పుట్టిన రోజు సందర్భంగా మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలకు 7 అంబులెన్సులు ప్రభుత్వ ఆస్పత్రికి కానుకగా ఇచ్చిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అందులో భాగంగా ఈరోజు నర్సాపూర్ నియోజకవర్గ నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్సు రఘునందన్ రావు ఆదేశం మేరకు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ పావని కీ అంబులెన్సు ను అందించడం జరిగింది. పేద ప్రజల సేవలకు ఉపయోగించాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్, సంగసాని సురేష్ , మండల్ అధక్షలు చంద్రియా, నగేష్, నాగప్రభూ, పెదపూలి రవి, దాసు, బీజేపీ నర్సాపూర్ అసెంబ్లి నాయకులు భాదేబాలరాజ్, సంగసనిరాజు, దిగంబర్, సంగమేష్, రాములునాయక్, సదానందం, ఆంజనేయులు గౌడ్, ఆంజనేయులు, భిక్షపతి, అర్వింద్ వాల్దాస్, ఉదయగౌడ్, మహేందరగౌడ్, నగేష్ గౌడ్, శ్రీకాంతచారీ, చారి, శ్రీకాంత్,



ప్రేమ్ కుమార్, పూర్ణచందర్, స్వామి, శేఖర్ మరియు వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి సన్నిధిలో

## ప్రత్యేక పూజలు:ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చేరు మేజర్ న్యూస్ : పటాన్ చేరు మండలం చిట్కుల్ గ్రామంలో గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, నూతన దేవాలయాల నిర్మాణాలకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు, ప్రతి ఒక్కరూ దైవ భక్తిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు, పటాన్ చేరు నియోజకవర్గ ప్రజలకు వేణుగోపాల స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, వెంకట్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,విష్ణువర్ధన్ రెడ్డి, రాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి పంటకు సాగునీరు సమృద్ధిగా అందుతుంది

## జిల్లాలో రెండు లక్షల ఎకరాలు వరి సాగు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





కౌడిపల్లి మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కలెక్టర్ సోమవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామంలో పర్యటించి రైతులు పండించిన వరి పంట పొలాలను పరిశీలించారు. దేవులపల్లి గ్రామం జంగం రమేష్ రెండు ఎకరాల వరి పంటను కలెక్టర్ పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ పంట కోతకు వచ్చేందుకు పట్టేకాలం, సాగునీరు పొదుపుగా వాడే పద్ధతి, వరి పంటకు ఇంకా ఎన్ని తడుల అవసరం, గత సంవత్సరం వరి పంట సాగు వివరాలు, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారనీ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట లకు సమృద్ధిగా సాగునీరు అందుతుందన్నారు. వ్యవసాయ





అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు సూచనలు అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ సబ్ డివిజన్‌కు

## ప్రభుత్వము నుండి వాహనం మంజూరు

### : తూప్రాన్ సబ్ డివిజన్ డిఈ గరత్ మంత్ రావు




తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ విద్యుత్సబ్ డివిజన్ కు వెహికల్ ఏర్పాటు మంజురైనట్లు డివిజన్ డి ఈ గరత్ మంత్ రావు ఆయన మాట్లాడుతూ సోమవారం శ్రీ నాచగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో వెహికల్ ప్రత్యేక పూజలు నిర్వహించామని పేర్కొన్నారు, , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ఇండస్ట్రీ వర్క్ ల కోసం వాహనం తీయడం చేశారని అలాగే సబ్ డివిజన్ కు 5 మండలాలు ఉన్నందున ఏ మండలానికి అయినా అత్యవసరం ఉంటే ట్రాన్స్ఫార్మ్ గాని ఇతర వస్తువులు స్టీలు వస్తువులు తీసుకొని ఎక్కడ ప్రాబ్లం ఉన్నా కరెంటు సమస్యను పరిష్కరించుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏడిఈ శ్రీనివాస్, ఏ ఈ వెంకటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిబి,క్షయ నివారణలో జిల్లాకు ప్రత్యేక స్థానం : జిల్లా వైద్యాధికారి డాక్టర్.పాల్వన్ కుమార్




సిద్దిపేట:మేజర్ న్యూస్: ప్రపంచ క్షయ వ్యాది నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.పాల్వన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మన జిల్లా క్షయ నివారణకు తీసుకుంటున్న చర్యలు,చేపట్టిన కార్యక్రమాల పనితీరు టిబి రోగులకు అందుతున్న సేవల్లో సిద్దిపేట జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.క్షయ రోగులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సేవలను వినియోగించు కోవాలని కోరారు.అనంతరం జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఏఎన్ఎమ్ లకు,ఆశాలకు వారి యొక్క సేవలను గుర్తించి వారికి మెమెంటోలు అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ అరుణ కుమార్, డాక్టర్ ఆనంద్,డాక్టర్ రేవతి,జిల్లా టీబీ సూపర్ విసర్ లగిశెట్టి రాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల రాజిరెడ్డి కి జన్మదిన

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జన్మదిన సందర్భంగా మండలం అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ సీనియర్ నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ యేళ్ల గారి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజిని) మండల జనరల్ సెక్రటరీ గంగసాని మహేశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కి గురువారం జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మైనంపల్లి హన్మంతరావు కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

తూప్రాన్: మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కు తూప్రాన్ లోని నర్సాపూర్ చౌరస్తాలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. మైనంపల్లి హన్మంతరావు తూప్రాన్ మండలం యావాపూర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, తూప్రాన్ కాంగ్రెస్ నాయకులు నాగులపల్లి వెంకట్ రెడ్డి, పడాల్ పల్లి సీనియర్.కుమ్మరి రఘుపతి, నాయకులు డాక్టర్ అఫ్సర్ భాయ్, కుమ్మరి రమేష్, గరిగే నర్సింగ్ రావు, బల్ రాంరెడ్డి, పోతరాజు



దన్ రాజు తో పాటు సుమారు వంద కార్ల కాన్వాయ్ తో రాగా రహదారి పై ఒక పెద్ద ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

# చెట్లను నరికి వేటపై స్థానికుల ఆగ్రహం - దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



సదాశివపేట, మేజర్ న్యూస్....సదాశివపేట పట్టణ మండల పరిధిలో చెట్లను అక్రమంగా నరికి వేట చేస్తున్న దుండగులు రెచ్చిపోతున్నారు. పర్యావరణ పరిరక్షణకు భంగం కలిగిస్తూ డబ్బుల కోసం మళ్లీ మళ్లీ చెట్లను నరికి వ్యాపారం సాగిస్తున్నారు. అయితే, ఈ అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నా అటవీ శాఖ అధికారులు మాత్రం దీని పట్ల మొద్దు నిద్రలో ఉన్నారని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. చెట్లను సంరక్షించేందుకు ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, ఇక్కడ మాత్రం నిర్లక్ష్యం చెట్ల నరికివేతకు దారి తీస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల ఆవేదన: "ఇలా చెట్లను నరికి వదలితే భవిష్యత్తు తరాలకు పర్యావరణం మీద ముప్పు ముంచుకొస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ అక్రమార్కులను పట్టుకుని కఠినంగా శిక్షించాలి" అని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల స్పందనపై ఎదురుచూపు: ప్రాంతంలో అక్రమంగా చెట్లను నరికివేత ఆగిపోవాలంటే సంబంధిత శాఖ అప్రమత్తంగా ఉండాలని, బాధ్యులను శిక్షించి ఆదర్శంగా నిలపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంలో అటవీ శాఖ ఎలా స్పందిస్తుందో చూడాలి.

# గ్రామాల్లో మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి

## : టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల రెడ్డి

కంది సూర్య మెజర్ న్యూస్: గ్రామాల్లో మంచినీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని టిజిఐఐసి చైర్పర్సన్ నిర్మల రెడ్డి తెలిపారు. కంది మండలం చర్లగూడెం గ్రామంలో సింగిల్ ఫేజ్ మోటార్ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాల్లో ఎక్కడైనా మంచినీటి సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలను కోరారు. ప్రతి ఇంటికి పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, మాజీ ఎంపీపీ ఆంజనేయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కందిలో త్రాగునీటి సమస్య - ప్రజలు తీవ్ర ఇబ్బందులు

## - గ్రామపంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలి

కంది సూర్య మెజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లా, కంది గ్రామ పంచాయతీ 12వ వార్డులో మిషన్ భగీరథ ద్వారా గత సంవత్సరం నుంచి మంచినీటి సరఫరా నిలిచిపోయినట్టు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బోర్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. అయితే, ఇటీవల బోర్ మోటార్ కాలిపోయి నీటి సమస్య మరింత తీవ్రతరమైంది. స్థానిక ప్రజలు ఆరాటపడుతూ, అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. "మిషన్ భగీరథ నీరు తక్షణమే అందుబాటులోకి తెచ్చి, బోర్ మోటార్ను రిపేర్ చేసి మాకు తాగునీటి సమస్యను పరిష్కరించాలి" అని వారు కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కంది గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి అదే గ్రామంలో పంచాయతీ కార్యదర్శి విద్యాధర్ గౌడ్పై అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. స్థానికుల కథనం ప్రకారం, 63 ఎకరాల్లో అభివృద్ధి చేసిన కేకేర్ శిల్ప వెంచర్కు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఎన్ ఓ సి జారీ చేశారని ఆరోపిస్తున్నారు. అంతేకాక, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ (ఎంపీవో) కు తెలియకుండా నోట్ఫైల్



రూపొందించకుండా అనుమతులు ఇచ్చినట్లు విచారణలో ఆయన ఒప్పుకున్నారని సమాచారం. ఈ విషయమై డి ఎల్ పి ఓ మేడం విచారణ జరిపినప్పటికీ, నాలుగు నెలలు గడిచినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి, పంచాయతీ కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణికి 69 దరఖాస్తులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 69 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. రెవెన్యూ శాఖ 25 , పౌరసరఫరాల శాఖ 02,సర్వే ల్యాండ్ 3, పంచాయతీ & పి టి విభాగం 7, పంచాయతీరాజ్ 4,డి.ఆర్.డి.ఓ 3,మున్సిపల్ 10, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 3, పశు వైద్య శాఖ 2, వైద్య & ఆరోగ్యశాఖ 3, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, ఆర్.డి.ఓ లు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సోమవారం నాడు దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీ బొంతపల్లి ఆలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన తెలిపారు, రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రంగా పేరొందిన దేవస్థానం, బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇతర జిల్లాలకేని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు, రానున్న రోజుల్లో వీరభద్ర స్వామి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్



ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ ఈవో శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# బోరంచ ఆలయాన్ని అభివృద్ధి చేయాలి ఎమ్మెల్యే సంజీవరెడ్డి




నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అసెంబ్లీలో సమావేశాలలో శనివారం మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఉన్న బోరంచ నల్ల పోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు 15 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు మాంజీర నది తీరాన వెలసిన నల్ల పోచమ్మ సంగమేశ్వర దేవస్థానాలను అభివృద్ధి చేయాలని కోరారు అలాగే మంజీరా నదిలో బోటింగ్ ప్రాంతంలో ఏకో టూరిజం టెంపుల్ టూరిజం లో డెవలప్ చేయడం ద్వారా భక్తులకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కలెక్టర్


## ప్రజావాణికి 85 దరఖాస్తులు

### అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణికి 85 దరఖాస్తులు వచ్చాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖలకు వచ్చిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ధరణి సమస్యలు- 30, పెన్షన్-03, ఇందిరమ్మ ఇల్లు-03, ఉద్యోగ ఉపాధి పై-02, ఇతర సమస్యలు-47 మొత్తం ఈరోజు 85 దరఖాస్తులు ప్రజల నుంచి అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టి గురుకుల పాఠశాలలో నూతన పురిఫైర్ వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని కరస్ గుత్తి గ్రామంలో ఎస్టి గురుకుల పాఠశాలలో నాగలి గిద్ద ఎమ్మార్వో కవిత శివశంకర్ సహకారంతో నూతన పురిఫైర్ వాటర్ ప్లాంట్ ని ఏర్పాటు చేసిన సందర్భంగా గురువారం ప్లాంట్ నీ ప్రారంభించిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట విఠల్ పాటిల్ తాజా మాజీ సర్పంచ్ లు అనిత గుండె రావు పాటిల్ అనిల్ పాటిల్, మాజీ ఎంపిటిసి పండరి నాథ్, నారాయణ జాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పాటిల్ అంబ్రేష్,మరియు తదితర ఉన్నతాధికారులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వం : ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం జరిగింది గతంలో రైతులకు సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లు ఇవ్వడం జరుగుతుండే తర్వాత స్మగ్లర రిప్టి ఇరిగేషన్లు ఇవన్నీ కూడా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇవ్వడం జరిగింది కానీ గత 8 10 సంవత్సరాల నుండి టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మొత్తం నిర్వించియం గాంచి కేవలం ఓట్లు దండుకోవడానికి రైతుబంధు పేరుమీద మాత్రమే రైతుబంధు పథకం కొత్తగా ప్రవేశపెట్టి ఎవరికంటే వారికి పెద్ద భూస్వాములకు వ్యవసాయం చేయని వాళ్లకు రియల్ ఎస్టేట్ వాళ్లకు రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన వారికి కూడా రైతుబంధు ఇవ్వడం జరిగింది వేలకోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేయడం జరిగింది కానీ మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాధనం దుబారా కాకూడదని నిజమైన రైతులు ఎవరైతే ఉన్నారో వారికి పెట్టుబడి సాయం కింద ఎకరాకు 5000 రూపాయలు ఉన్నదానిని 6000 రూపాయలకు పెంచి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందజేస్తున్నాము అలాగే రైతు భరోసా భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని సంవత్సరానికి 12,000 రూపాయలు అందజేస్తున్నారు అలాగే రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు ప్రభుత్వ సబ్సిడీ తో కొంత బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి వారికి కూడా స్వయం ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తుంది అలాగే కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ల పైన ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి మిషన్ భగీరథ నీళ్లు అందించలేకపోతున్నారు గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన మిషన్ భగీరథ నీరును కాంగ్రెస్ ప్రభుత్వంలో అందించలేక పోతున్నారని వారు మాట్లాడుతున్నారు అలా మాట్లాడడానికి సిగ్గుచేటు ఉండాలి ఉన్న సిసి రోడ్లను తవ్వేసి నాసిరకం పైపులు వేసి కాంగ్రెస్ హయాంలో వాటర్ సప్లై గురించి వేసిన పైప్లైన్లు మళ్లీ తవ్వేసి కమిషన్ల గురించి ఎక్కడ అవసరం ఉన్న దయాబెటిక్ పైప్ లైన్లు వెయ్యకుండా చివరి గ్రామాలకు నీరు అందకుండా ఎన్నో సమస్యలు గురి చేశారు కాకపోతే వాళ్ళు చేసిన ఐదు సంవత్సరాలలో పైపులన్నీ డ్యామేజీ అయ్యాయి ఎక్కడ కూడా సపరేట్ పైప్ లైన్ వేయలేదు దానివల్ల ఎన్నో ఇబ్బందులు గురయ్యాయి పంటలను ఎండబెట్టకుండా నల్లవాగు కాలువ ద్వారా వేల ఎకరాలకు నీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ పల్లి రిజర్వాయర్ కు వెంటనే నీరు అందిచండి

**- రైతుల పంటలకు నీళ్ల అందించడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం - ఎండిపోతున్న రైతుల పంటలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి - ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి - తపస్ పల్లి రిజర్వాయర్ను నింపి చెరువులు కుంటలకు నీళ్లు - వదలక పోతే పోరాటం ఉధృతం చేస్తాం : సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి.**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ అవకాశం ఉన్నా చేర్యాల ప్రాంత చెరువులు, కుంటలను తపస్ పల్లి రిజర్వాయర్ ద్వారా నీళ్లను నింపకుండా నిర్లక్ష్యం వహించిన కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంత నాయకులు, ప్రజా ప్రతినిధులు బాధ్యత వహించి ఎండిపోతున్న రైతుల పంటల కు నష్టపరిహారం ఎకరాకు 50 వేల చొప్పున అందించాలని తపస్పల్లె రిజర్వాయర్ ను వెంటనే దేవాదుల నీటితో నింపి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట, మండలాల రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతులను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చేర్యాల ప్రాంత రైతాంగం పోరాటాల ద్వారా తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో సిపిఎం ఆధ్వర్యంలో ఇక్కడి రైతాంగానికి మద్దతుగా రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆముదాల మల్లారెడ్డి రాస్తారోకోను ఉద్దేశించి మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలా లు భౌగోళికంగా సముద్ర మట్టానికి 5 వందల అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వల్ల రైతుల పంటలు ఎండిపోవడం జరుగుతున్న దృష్ట్యా గత ప్రభుత్వాలు ముందుచూపుతో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా తపస్ పల్లి రిజర్వాయర్ ను నిర్మించి ఇందులో నుండి కాలువల ద్వారా నాలుగు మండలాలలో నీ చెరువులు, కుంటలను నింపేందుకు ప్రణాళిక బద్ధమైన ఏర్పాట్లు ఉన్నప్పటికీ ఈ సంవత్సరం అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు రైతుల పట్ల ముందు చూపు లేకుండా ఏమాత్రం చిత్తశుద్ధి చూపకుండా నీళ్లను నింపకుండా నిర్లక్ష్యం వహించారని రాబోయే కరువులు గుర్తుచేస్తూ సిపిఎం పార్టీ గత రెండు నెలల నుండి అధికారులకు వినతి పత్రాలు, పత్రికా ప్రకటనలు, ఎండి పోతున్న చేనులను సందర్శించడం లాంటి కార్యక్రమాలు చేసినప్పటికీ ఏమాత్రం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పట్టించుకోని కారణంగా ఈరోజు చేర్యాల ప్రాంత రైతాంగం తీవ్రంగా నష్టపోయారని రైతుల పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీళ్లు తగ్గడంతో కొత్తగా రైతులు బోరు బావులను తవ్వుకున్న నీళ్లు రాక పోగా రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు జరిగిన ఈ నష్టానికి కారణం అధికార పార్టీ ప్రభుత్వమని, ఇక్కడి ప్రాంత అధికార ప్రజా ప్రతినిధు లే అని ఇందుకు పూర్తి బాధ్యత అధికార కాంగ్రెస్ పార్టీ వహించి ఎండిపోయిన రైతుల పంట పొలాలను సంబంధిత అధికారులతో పరిశీలించి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇప్పించాలని, రాబోయే రోజుల్లో చేర్యాల ప్రాంతంలో పశువులకు నీళ్లు తాగేందుకు కూడా కరువు వచ్చే పరిస్థితులు ఉన్నాయని ఈ పరిస్థితుల దృష్ట్యా వెంటనే తపస్ పల్లి రిజర్వాయర్ ను దేవాదుల నీళ్లతో నింపి ఈ ప్రాంత చెరువులను, కుంటలను నింపాలని లేని పక్షంలో చేర్యాల ప్రాంత రైతాంగం పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై అధికార కాంగ్రెస్ ప్రభుత్వ తీరును మార్చేందుకు రైతాంగంపై కనికరము లేని ఈ ప్రభుత్వంపై తిరుగుబాటు పోరాటాలు నిర్వహించాలని రైతులంతా ఏకమై సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దతునిస్తూ పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, బద్దిపడగ కృష్ణారెడ్డి, అలేటి యాదగిరి,చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్,కొమురవెల్లి మండల కార్యదర్శి తాడూరి రవీందర్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, మద్దూరు మండల కార్యదర్శి ఎం డి షఫీ మండల పట్టణ ,కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయినీ మల్లేశం,రాళ్లబండి భాస్కర్, రాళ్లబండి చందు,ఎర్రబోస్ అశోక్, మోకు దేవేందర్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, గందాల బాలు,నాగపురి కనకయ్య, బుట్టి చందు,మోకు ఇంద్రం, స్వర్గం శ్రీకాంత్, తేలు ఇస్తారి,చక్రపాణి, బాలస్వామి, గుంద్ర రవీందర్, దండ్ల రమేశ్, నర్సింగ రావ్,గర్నపల్లి చంద్రం, పండుగ యాదగిరి,ఆముదాల రంజిత్ రెడ్డి, తాడూరి భరత్,బొడిగాం. రాంరెడ్డి, బూరుగు సత్తయ్య, కొంగరి కృష్ణమూర్తి, నూర్ బి, దొనికల కనకవ్వ, ఉల్లంపల్లి సాయిలు,తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పై రేషన్ డీలర్లకు అవగాహన



మదద్దారు,దూల్మిట్ట/మేజర్ న్యూస్ : ఏప్రిల్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ పై మద్దూరు దూల్మిట్ట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లు రహీం, మధుసూదన్ లు గ్రామాల రేషన్ డీలర్లకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్లు మాట్లాడుతూ దొడ్డు బియ్యం స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయుటకు రేషన్ డీలర్లకు ఆదేశించినట్లు తెలిపారు. ఏ ఒక్క లబ్ధిదారునికి కూడా దొడ్డు బియ్యం పంపిణీ చేయకూడదని సూచించారు. ఏ రేషన్ డీలర్ అయిన ఉత్తర్వులను నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ ఐ లు రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప కళ్యాణ మహోత్సవంలో

## పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల్ గారిడేగవ్ గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న బీరప్ప స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సోమవారం హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్లు బాలాజీ రావు, కేరోబా రావు, పండరి గోండ, యువ నాయకులు జ్ఞానేశ్వర్ కురుమ సంఘం నాయకులు తదితరులు ప్రజలు భక్తులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండల్ నమస్తే తెలంగాణ దినపత్రిక విలేకరి క్రాంతి శ్రీనివాస్ నీ కంటి శాస్త్రి చికిత్స చేసుకొని వచ్చిన సందర్భంగా ఆ విషయం తెలుసుకుని సోమవారం వారి స్వగృహం కంగ్టి కి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి కూతురు యువ నాయకురాలు శ్రేయ రెడ్డి, ఈ కార్యక్రమంలో వారి వెంట కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ తదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డు లో ఇఫ్తార్ విందు కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం నాడు సదాశివపేట పట్టణంలోని పిట్టలకేరిలో 18వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇలియాజ్ షరీఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు న్యాయవాది, మన్ బీన్ వ్యవస్థాపకులు ఎంఏ ముఖీమ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఏ ముఖీం, ఇలియాజ్ షరీఫ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు అతిముఖ్యమైందని, రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు సోదరీమణులు ఉపవాస దీక్షలు చేపట్టి వారి యొక్క అల్లాకు భక్తిశ్రద్ధలతో ప్రార్థించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంక్ష రెడ్డి పాదయాత్రకు భయపడుతున్న బిఆర్ఎస్

**- పాదయాత్రకు భయపడి రోబో ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్**
**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంకుంట ఆంక్ష రెడ్డి చేపట్టిన చలో రాజ్ భవన్ (ప్రజా పోరు యాత్ర) విజయవంతం అవుతుంటే భయంతో ప్రజలలో తమ పార్టీ అధినేత గజ్వేల్ శాసనసభ్యులు కేసీఆర్ చులకన అవుతున్నాడని బరిదాష్ కాక కొందరు బిఆర్ఎస్ నాయకులు పాదయాత్ర గురించి తప్పుడు ప్రచారం సోషల్ మీడియాలో, వాట్సప్ గ్రూప్లో చేస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. పాదయాత్ర మొదలు కాకముందు నుంచే ఈ పాదయాత్ర యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి చేస్తున్నారు వారికి మద్దతుగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మద్దతు పలుకుతూ సంఘీభావంగా వాళ్ళు పాదయాత్ర చేస్తున్నారు అని అన్నారు. మొదటి రోజు సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో కూడా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంక్ష రెడ్డి లెటర్ హెడ్ పై ఇవ్వడం జరిగింది. ఈ యాత్రతో గజ్వేల్ ప్రజలు చైతన్యవంతులవుతున్నారని బిఆర్ఎస్ నాయకులు భయపడి రోబో ప్రచారం చేయడం జరుగుతుంది. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి కారు, బైకు పై పాదయాత్ర చేస్తున్నట్టు ప్రచారం చేయటం సిగ్గుచేటు, నర్సారెడ్డికి నడుము నొప్పి ఉన్న మాట వాస్తవం వ్యక్తిగత విషయాన్ని సోషల్ మీడియాలో బిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు అని ఎద్దేవ చేశారు. ఇలాంటి గ్లోబల్ ప్రచారాలు మాని శాసనసభ్యుడిగా ఎన్నికైనటువంటి కెసిఆర్ ని గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కూర్చోబెట్టి ప్రజా సమస్యలు తీర్చాలని లేనియెడల మీ బిఆర్ఎస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అజహర్, గుంటుకు శ్రీను, నాంపల్లి బాబూ రావు, ముక్తార్, కొడకండ్ల బాలు, అనంతరావు పల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**– ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తున్న సిసి రోడ్డు**



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండల గ్రామాల్లో ప్రత్యేక శ్రద్ధతో చేపడుతున్న సిసి రోడ్ల పనులు కొల్చారం హెడ్ క్వార్టర్ తోపాటు ఘనపూర్ కిష్టాపూర్ కొంగోడు జలాల్పూర్ వివిధ గ్రామాల్లో సిసి రోడ్లు ఊపందుకున్నాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు సిసి రోడ్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు వేగవంతంగాచేపడుతున్నారు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సహకారంతో సిసి రోడ్లు జోరుగా ఊపందుకున్నాయి కొల్చారం మండల గ్రామాల్లోని సిసి రోడ్లు నిర్మాణం పట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తం చేస్తున్నారు వర్షకాలం వచ్చిందంటే వీధుల్లో తిరగడానికి మరియు టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది వీటిని దృష్టిలో పెట్టుకొని కొల్చారం మండలంలోని గ్రామాల్లో సిసి రోడ్ల పనులు జోరుగా కొనసాగిస్తున్నారు.

# బొల్లారం మున్సిపాలిటీలో జోరుగా అక్రమ నిర్మాణాలు

**సర్వేనెంబర్ 44, 46లలో అక్రమంగా ప్రహరీ నిర్మాణం**

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో దామర చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో అక్రమ నిర్మాణాలు ఏదేచ్ఛగా కొనసాగుతున్నాయి.అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 44, 46 సర్వే నెంబర్ లలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రహరీ గోడ, నిర్మాణాలను దర్జాగా చేపడుతున్నారు.దీంతో మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండిపడకుండా చూడాలని కోరుతున్నారు.టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు అనధికార అక్రమ నిర్మాణాలను విచారణ జరిపి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# దుబ్బాక బస్టాండును పరిశీలించిన నూతన డిఎం రఘు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట డిపో మేనేజర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రఘు సోమవారం నాడు దుబ్బాక డిపోను బస్టాండ్ ను సందర్శించారు. దుబ్బాక డిపో కూడా సిద్దిపేట డిపో మేనేజర్ నియంత్రణలో ఉండటంతో ఆయన దుబ్బాక డిపోను బస్టాండును సందర్శించి డిపో పరిస్థితి బస్సులు సిబ్బంది దుబ్బాక డిపో పరిధిలో ఏ ఏ రూట్లో బస్సు నడుస్తున్నాయి ? ఏ రూట్లో ఆర్టీసీ బస్సులు అద్దె బస్సులు తిరుగుతున్నాయనే వివరాలను దుబ్బాక డిపో ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎస్ టీ ఐ కనక లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. ఇంకా డిపో పరిధిలో వివిధ రూట్లలో నడపాల్సిన బస్సులు అందుబాటులో ఉన్న బస్సులు సిబ్బంది వివరాలను ఆయన తెలుసుకున్నారు. అదేవిధంగా డిపోకు వస్తున్న ఆదాయ వివరాలను ఈపీకే కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం దుబ్బాక బస్టాండ్ లో పర్యటించి ప్రయాణికులకు అందుబాటులో ఉన్న సేవలు ఎంక్వయిరీ విభాగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవలే దుబ్బాక బస్టాండ్ లో సెప్టిక్ ట్యాంకు కూలిపోయిన విషయాన్ని డిఎం రఘు దృష్టికి ఎస్టిఐ కనకలక్ష్మి ఆర్టీసీ ఉద్యోగులు తీసుకొచ్చారు. సెప్టిక్ ట్యాంక్ పునర్ నిర్మాణానికి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని సందర్భంగా డిఎం రఘు చెప్పారు. కాగా ఆర్టీసీలో అమలవుతున్న మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని డిఎం రఘు అన్నారు.

# జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# అంబలి పంపిణీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ గ్రామంలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుట్టపు మచ్చేందర్ సూచన మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు స్థానిక గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు పరశు రాం రెడ్డి, శ్రీనివాస్ సాగర్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



మునిపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఖమ్మంపల్లి, బుదేరా, కలపల్లి బేలూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు సోమవారం నాడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ ఆధ్వర్యంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు బూటకం హామీలుగా మిగులుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో టిఆర్ఎస్ హయాంలో ప్రజలు, రైతులుకు సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎన్నికల ముందు 6 గ్యారంటీలు ఇస్తాం అంటూ ప్రజలకు మాట ఇచ్చారు కానీ.. ఆర్ గ్యారంటీలు కాదు కదా గ్యారెంటీ లేని పథకాలుగా మారాయన్నారు. అందోల్ నియోజకవర్గానికి మంత్రి దామోదర రాజనర్సింహ తీవ్ర అన్యాయం చేశారని బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వలేకపోయారని అన్నారు. రైతుల పంటల సాగు కోసం సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని గతంలో ప్రారంభిస్తే ఇప్పుడు దాని ఊసు ఎత్తడం లేదన్నారు. అలాగే లింగంపల్లి గ్రామ శివారులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 500 ఎకరాల భూములను సేకరించి రైతులకు చెక్కులు కూడా అందించామని.. ఆ ప్రాసెసింగ్ యూనిట్ ఊసే ఎత్తడం లేదు అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్, నాయకులు భాస్కర్ , కుతుబోద్దిన్ , శివశంకర్, మౌలానా, సుల్తాన్, దుర్గయ్య, సుభాష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# ఆవుల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి




కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం కాంగ్రెస్ నాయకులు ఏల్లు గారి శ్రీనివాస్ రెడ్డి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గురువారం జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఆవుల రాజిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన వెంకట్ గౌడ్ (గజిని)**




కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం కాంగ్రెస్ నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజిని)నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గురువారం జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కెసిఆర్ అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తున్నాం

**- కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతాం**
**- ప్రాజెక్టుల్లో భూములు కోల్పోయిన నిర్వాసితులను ఆదుకుంటాం**
**- నెలరోజుల్లో బాధిత కుటుంబాలతో చర్చించి ఆదుకునేలా చర్యలు**
**: గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి**



గజ్వేల్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై దర్యాప్తు జరిపిస్తుండగా, కెసిఆర్ బర్తరఫ్ కోసం న్యాయపరంగా దృష్టి పెడతామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం కెసిఆర్ ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ డిసిసి అధ్యక్షులు, గజ్వేల్



మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు అంక్షా రెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సిద్దిపేట నుండి రాజ్ భవన్ వరకు పోరుబాట పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ కాంగ్రెస్ నేతలను తన నివాసానికి రప్పించి డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఎలక్షన్ రెడ్డి, భూమ్ రెడ్డి లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మల్లన్న సాగర్, కొండ పోచమ్మ రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యలను వారు ఆయన దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నెల రోజుల్లో నిర్వాసితులతో సమావేశం ఏర్పాటు చర్చిద్దామని, వారిని అన్ని రకాల ఆదుకునేలా చర్యలు తీసుకుందామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా గజ్వేల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులకు నిధులను మంజూరి చేస్తానని స్పష్టం చేశారు. ముఖ్యంగా నర్సారెడ్డి ఆరోగ్యం బాగా లేనప్పటికీ పాదయాత్ర చేపట్టడం పట్ల కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిందని అన్నారు. అనంతరం పెద్ద ఎత్తున తరలివచ్చిన పార్టీ శ్రేణులతో ఆయన కరచాలనం, అభివాదం చేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక కార్యదర్శి సాజిద్ బేగ్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ జెడ్పిటిసి ప్రభుదాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు లక్ష్మారెడ్డి, మోహన్, సలీం, ఆయా మండలాల బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, లింగారావు, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, తమ్మలి శ్రీనివాస్, కిష్టా గౌడ్, నాయకులు వెంకట్ నర్సింహారెడ్డి, అట్ల భాస్కర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త, సుకేందర్ రెడ్డి, సుల్తాన్, తిరుమల్ రెడ్డి, మాధవరావు, రమేష్ గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ జన చైతన్య యాత్ర సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ధనలక్ష్మి

**: డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి**





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజవర్గం మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో సోమవారం రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య పాదయాత్ర ఉంటుందని జై బాబు-జై భీమ్-జై సంవిధాన్, అభియన్ ర్యాలీ పేరుతో ఈ కార్యక్రమం నారాయ-ణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లో నిర్వహించడం జరుగుతుందని నారాయణఖేడ్ నియోజకవర్గ "జై బాబు-జై భీమ్-జై సంవిధాన్"అభియన్ ర్యాలీ ఇ%శీ%న్చార్జి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ధనలక్ష్మి అన్నారు సోమవారం నారాయణఖే నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ యాత్ర కోసం గ్రామ పట్టణ నియోజకవర్గ ప్రతి పల్లెపల్లెన ప్రతి గడప గడపకు పాదయాత్ర ఉంటుందని మహాత్మా గాంధీ శతాబ్ద జయంతిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు అలాగే స్వతంత్ర సమరయోధులను అవమానిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రవర్తిస్తుందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమీత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం అని అన్నారు మహనీయుల ఆశయాలను కాపాడడంతోపాటు ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదించి రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా "జై బాబు-జై భీమ్-జై సంవిధాన్"అభియన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి మరియు నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ గౌడ్ కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు పోచయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ ఎస్టీ సేల్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణలో నిరంతర

## వృత్తి విద్య యొక్క ప్రాముఖ్యత

## ఘనంగా చదువుల మహెూత్సవ వేడుకలు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ఆరోగ్య సంరక్షణలో నిరంతర వృత్తి విద్య యొక్క ప్రాముఖ్యత (సిపిడి) చదువుల మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందనిప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర కుమార్ తెలిపారు.సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో పిల్లి కోటల్ వైద్య కళాశాల నందు ఆహార నాడీవ్యవస్థల సమన్వయ ఆరోగ్య పరిరక్షణ చదువుల మహెూత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ రవీంద్ర మాట్లాడుతూమెదక్ వైద్యశాలలో (శరీర ధర్మశాస్త్ర విభాగ) ఆచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ ఆలూరి శాంతకుమారి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉంద్రజవరపు సుమంత్ పర్యవేక్షణలో మెదక్ వైద్య కళాశాలలో "ఆహార నాడీవ్యవస్థల సమన్వయ ఆరోగ్య పరిరక్షణ" "జీర్ణవ్యవస్థ మరియు కేంద్ర నాడీ గట్ మెదడు కనెక్షన్ యొక్క ఉద్దేశం సంబంధిత విషయాలపై చర్చించడం జరిగిందని తెలిపారు చదువుల మహెూత్సవ వేడుకలు: 50 వైద్యవిద్యార్థులకు చిత్రపట ప్రదర్శన పోటీ (పోస్టర్ ప్రెజెంటేషన్ కాంపిటీషన్) 12 గ్రూప్ కాంపిటేషన్,, విద్యార్థిలకు మెడల్ బహూకరణ, పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ బహూకరణ చేశామన్నారు, వైద్య విద్యార్థుల యాంకరింగ్, పాటలతో వైద్య కళాశాల ఆవరణ పరిఢవిల్లినది అని చెప్పారు.వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ నీలి జయ, మెడికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్ బిపేట వారి సబ్జెక్టులో గెస్ట్ స్పీకర్ గా అద్భుతంగా వివరించడం జరిగింది అని తెలిపారుప్రొఫెసర్ డాక్టర్ ఆర్.అనిత,శరీర ధర్మశాస్త్ర విభాగ అధిపతి, వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్,వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రొఫెసర్ డాక్టర్ డి.ఎస్.మూర్తి, మైక్రోబయాలజీ విభాగం, వైస్ ప్రిన్సిపాల్ అకడమిక్, శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి వారి సబ్జెక్టులో విషయాలను వివరించడం జరిగిందన్నారు..పోస్టర్ ప్రెజెంటేషన్ కాంపిటీషన్ మొదటి బహుమతి గ్రహీత మొదటి సంవత్సర విద్యార్థి తౌఫిక్ ఉమర్ సైంటిఫిక్ వర్క్ షాప్ ఆరోగ్య పరిరక్షణ కై ఆహార పదార్థాల వినియోగం చేసి చూపించడం ఒక మైలురాయి. నిలిచింది అన్నారు.ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకోవలసిన పోషకాహారం గురించి చక్కటి అవగాహన కల్పించేందుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు.మెదక్ వైద్య కళాశాల ప్రారంభించిన ఆరు నెలల లోపు ఇటు వంటి అకాడమిక్ ప్రోగ్రాం జరగడం : .భారతదేశ వైద్య కళాశాల చరిత్ర లో నిలిచిపోతుందన్నారుతెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా, మహారాష్ట్ర, కేరళ తదితర రాష్ట్రాల నుంచి 240 వైద్యులు, 50 మొదటి సంవత్సర ఎంబీబీఎస్ స్టూడెంట్స్ పాల్గొనడం విశేషం.గా పేర్కొన్నారు.

# సీసీ రోడ్డు వేయకుంటే ప్రచారానికి రానివ్వం

## - ఎండలో నిల్చొని నిరసన తెలిపిన మహిళలు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని ఏడవ వార్డుకు చెందిన కుటుంబాలు ఈ రోజున అందరూ కలిసి మధ్యాహ్నం ఎండలో నిల్చొని నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మా గ్రామంలోని మా వార్డుకు రాష్ట్ర ప్రభుత్వం %చీ=జు+ూ% నిధులతో సీసీ రోడ్డు నిర్మించాలని, గ్రామపంచాయతీలో గత రెండు సంవత్సరాల క్రితమే తీర్మానం చేశారు. ప్రస్తుతం మన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మన గ్రామానికి కూడా సిసి రోడ్లుమంజూరు అవ్వగా.. అందులో మాకు మంజూరు అయిన రోడ్డును మా కింది వాడకట్టుకు తరలించుకొని పోయి వేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఏ ఊరిలో అయినా సీసీ రోడ్లు పైనుంచి కిందికి వేస్తారు కానీ, ఇక్కడ కింది నుండి పైకి ఎలా వేస్తారని అన్నారు. అలాగే మా వాడకట్టు నుండే అనేకమంది మెయిన్ రోడ్డుకు రావడం మరియు పాత గ్రామపంచాయతీ వరకు కూడా ఇదే వాడకట్టు నుండి ప్రజలందరూ వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈమధ్య జరిగిన ఎన్నికల్లో మా వార్డు యువకులు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో పాల్గొని వారి కుటుంబాలందరితో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేయించారని కానీ ఇప్పుడు ఇలా మా వార్డుకు అభివృద్ధి జరగకుండా కొందరు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మా గ్రామంలో సిసి రోడ్లను రెండు వైపులా జనాభా ఉన్న కుటుంబాల వార్డులలో వేయించాలని, ఈ విషయంపై మండల నాయకులు పునరాలోచించి మా వార్డుకు సీసీ రోడ్డును వేసిన తర్వాతనే మా కింది వార్డుకు వేయాలని డిమాండ్ చేసినారు. లేదంటే భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున ఎవరు ప్రచారానికి వచ్చిన మా వార్డుకు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో.. పండుగ పరుశరాములు, వడ్లూరి కనకచారి, కర్ణ కంటి లత, వడ్లూరి భాగ్యమ్మ, పండుగ పద్మ, యాడారం మధురమ్మ వడ్లూరి భావన, దారోజు రజిత, యాడారం దేవేంద్ర, కందోజు లక్ష్మి, వడ్లూరి రాజమణి తదితరులు పాల్గొన్నారు.